శ్రీనివాసరామానుజన్ జయంతి

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఆగిరిపల్లి మెయిన్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మక్కే వేణుగోపాలరావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ కంప్యూటర్లను తలదన్నే ఆయన మేధాశక్తికి భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భీమవరపు హర్షవర్ధని, సర్నాల అరుణ, మాతంగి నీలావతమ్మ, పీఎంసీ చైర్మన్ పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

మ్యాంగో రిక్రియేషన్ క్లబ్‌పై పోలీసుల దాడి

విశాలాంధ్ర- ఆగిరిపల్లి : ఆగిరిపల్లి మండలంలో గత కొద్దిరోజులుగా మ్యాంగో రిక్రియేషన్ క్లబ్‌లో కొనసాగుతున్న పేకాట శిబిరంపై పోలీసు ప్రత్యేక బృందాలతో ఆదివారం సాయంత్రం దాడి నిర్వహించారు. ఈ దాడిలో భారీగా నగదు, కార్లు, జూదరులు పట్టుబడినట్లు సమాచారం. దాడిలో సుమారు వందల పైగా కార్లు, 200 మంది వరకు జూదరులను పట్టుకున్నట్లు తెలుస్తోంది. పెద్ద మొత్తంలో నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ క్లబ్‌లో పేకాటలాడుతూ రాష్ట్రంలో పలు ప్రాంతాలకు చెందిన బడా బాబులు పట్టుబడినట్లు తెలుస్తోంది. నూజివీడు డీఎస్పీ ప్రసాద్, నూజివీడు టౌన్, రూరల్ సీఐలు ప్రత్యేక బృందాలతో దాడి చేసి పేకాటరాయుళ్లను,వాహనాలను అదుపులోనికి తీసుకొని పంచనామా నిర్వహిస్తున్నారు.

ఉపాధి పథకం నిర్వీర్యానికి కేంద్రం కుట్ర
యథాతథంగా కొనసాగించాలని వామపక్షాల ధర్నా

విశాలాంధ్ర-ఏలూరు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ దగ్గర సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో జి రాం జీ పథకానికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ, కే శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏలూరు నగర నాయకులు కాకి నాని, బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మతం ముసుగులో జిరాంజీ పథకంగా మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయంలో గ్రామీణ పేదలకు వలసల నుండి నివారణ కల్పిస్తూ ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే పేరుతో వికసిత్ భారత్ జిరాంజి పథకంగా పేరు మార్చి కేంద్రం వాటా 90% నుండి 60 శాతానికి కుదించడం ఉపాధి హామీ చట్టాన్ని రానున్న రోజులలో రద్దు చేసే ఆలోచనతోనే ప్రభుత్వం ఉందని వారు పేర్కొన్నారు. రాష్ట్రం వాటా పది శాతం నుండి 40 శాతానికి పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాలని,గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడం ద్వారానే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం జిరాంజి పథకాన్ని రద్దు చేసే వరకు వామపక్ష పార్టీలు కలిసొచ్చే పార్టీలను సంఘాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవికుమార్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్కే మున్ని, ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, పుప్పాల కన్నబాబు, సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్, ఎ. లక్ష్మీ ఇందిర, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు, ఎం. ఇసాక్, కంది విశ్వనాథం, శ్యామల రాణి, జే గోపి, కొండేటి బేబీ, కే సుధారాణి, జి. స్వాతి, పి .ఆదిశేషు, బళ్ళ కనకదుర్గారావు, కే రామాంజనేయులు, జి. కోటేశ్వరరావు, కె. నరసింహస్వామి, కె. రాంబాబు, ఉప్పులూరి లక్ష్మి, భవాని, బి. శంకర్, లెనిన్, జి. శివకుమార్, ఎస్. సత్యనారాయణ, అరుణ కుమారి, జి. ఏసుబాబు, బి కే యం యు నాయకులు బుగ్గల ప్రభాకర్, బి. ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ముసునూరు మండలం చెక్కపల్లి సెంటర్లో సోమవారం వామపక్ష పార్టీల సిపిఐ, సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున రాస్తారోకో,నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చెంగల వెంకటేశ్వర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంపై మొదటినుంచి

ముసునూరులో

కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. 2025 పేరుతో 197బిల్లును నేడు తెరపైకి తీసుకువచ్చిందని, ఈ బిల్లు చట్టం అయితే ఉపాధి హామీ చట్టం తలలేని ముఖంగా తయారవుతుందని ఎద్దేవా చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ 2047లో భాగం చేస్తూ గ్యారెంటీ రోజగర్, అజీవిక మిషన్ (గ్రామీణ) వీబీ- జి రామ్ జి 2025 బిల్లు తెచ్చారని అన్నారు, ఈ బిల్లులో పొందుపరిచిన విధానాలు కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడే చందంగా, కార్మిక సంఘాన్ని మరింత పేదరికంలోకి నెట్టేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం 2025 బిల్లు వద్దే వద్దని, 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నే అమలు చేయాలంటూ వామపక్ష పార్టీల నేతలు,కార్యకర్తలతో పాటు వ్యవసాయ, కార్మిక సంఘాల సభ్యులు నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త బిల్లు రద్దయ్యేంతవరకు ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని హెచ్చరించారు. సిపిఐ(ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు వేముల బక్కయ్య మాట్లాడుతూ కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజుల పని విధానాన్ని రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, ఒకసారి చూడు బ్రదర్ రైట్ సంగం సీనియర్ నాయకులు కూచిపూడి నాగేశ్వరరావు, ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు చాట్ల పుల్లారావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే ఆనంద్, సిపిఐ (ఎంఎల్) నాయకులు మేడూరి సర్వీస్, మహాలక్ష్మి,భవాని, రాణి,కార్మికులు పాల్గొన్నారు.

వేలేరుపాడులో

వేలేరుపాడు : మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇప్పలగుంపులో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు, పని విధానాలను మార్చడం ఆ పథకాన్ని నిర్వీర్యం చేయటానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాన్ని యధావిధిగా కొనసాగించకపోతే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు ఎదుర్కోక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బంధం నాగేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మడివి కామయ్య, బంధం పెద్ద నాగేశ్వరావు, సోందే నాగరాజు, పిట్టా ముత్యాలరావు, మడకం దేశమ్మ, బంధం రమాదేవి, చుక్కమ్మ, బంధం సాయమ్మ, పిట్టా చంద్రావతి, గంగాదేవి, బంధం అర్జున్, పిట్టావీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ఆ పేరుతోనే కొనసాగించాలని వికసిత్ భారత్ రామ్ జి రామ్ జి పేర్లను పెట్టడానికి చేస్తున్న కాషాయ పాలకుల కుయుక్తులను సిపిఐ, బికేఎంయు నాయకులు తీవ్రంగా ఖండించారు. కామవరపుకోట తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన

కామవరపుకోటలో

ధర్నాలో సిపిఐ మండల కన్వీనర్ టీవీఎస్ రాజు, బికేఎంయు నాయకులు గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వ కాలంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు చేయాలని వామపక్షాల పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ఆందోళన చేసిన ఫలితంగా ఆ పథకాన్ని గత 20 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్లో అమలు జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం పథకం కొనసాగింపునకు అవసరమైన బడ్జెట్ కేటాయించకుండా బడ్జెట్లో కోత విధిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చల్లమాల శ్రీనివాసరావు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మారం సత్యనారాయణ, బాలిన రమణారావు, వీరమల్ల జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి రూరల్: ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలని సీపీఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడానికి నిరసనగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చింతలపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షత వహించగా మామిళ్ళపల్లి వసంతరావు మాట్లాడుతూ వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా సాధించుకున్న పథకం ఉపాధి హామీ పథకమన్నారు.మహాత్మా గాంధీ పేరును మార్చాల్సిన

చింతలపూడి రూరల్‌లో

అవసరం ఎందుకు వచ్చింది అన్నారు .ఈ దేశ పాలకులు మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసత్వానికి నిదర్శనంగా ఉన్నారన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తలారి ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కుటుంబానికి కాకుండా కుటుంబంలో ఉన్న ప్రతి సభ్యుడికి వంద రోజుల పని కేటాయించాలని రోజుకి కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ముల్ల గిరి లాజరు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ తొర్లపాటి రాజు, సిపిఐ నాయకులు ముల్లగిరి నాగేశ్వరరావు, మోర్తా లక్ష్మణరావు, తక్కలపాటి ప్రసాద్‌రావు, చెంచయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తాళం సత్యనారాయణ, బోడ ఏసు పాదం, సముద్రాల సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని సీపీఐ జంగారెడ్డిగూడెం మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం జంగారెడ్డిగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

జంగారెడ్డిగూడెంలో

నిర్వహించి తహసీల్దారు స్లీవ జోజికి వినతిపత్రం సమర్పించారు.

సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీల సహకారంతో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేసి దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కూలీల పొట్టకొట్టేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదన్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని పేరు మార్చి వికాస భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ రజానీ కమిషన్ గ్రామీణ్ క్లుప్తంగా జి రామ్ జి పేరుతో మార్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొలిమే బాలయేసు, గుదే ఆశీర్వాదం, గొలిమే స్వప్న, జగన్నాధ హనుమంతు, ఎర్రగొర్ల బజారు, కుంచె నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు .

బంద్ ప్రశాంతం

విశాలాంధ్ర - వేలేరుపాడు : గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మండలంలో సోమవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఇటీవల ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజక వర్గం లేకపోవటాన్ని నిరసిస్తూ పలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు.

రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినప్పటికి పోలవరం నియోజకవర్గాన్ని కలపకపోవడం సరైన చర్య కాదని గిరిజన నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి పోలవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. బంద్‌కు సహకరించిన మండల ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, వ్యాపారస్తులకు, తదితర వర్గాలకు సాధన కమిటీ ధన్యవాదములు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా ప్రొటెక్షన్ గార్డుల ఏర్పాటు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - గణపవరం: విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా ప్రొటెక్షన్ గార్డులు ఏర్పాటు చేసినట్టు గణపవరం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ పి కె టి పరమేశ్వరావు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మండల కేంద్రమైన గణపవరం గ్రామం బాలయ్య చెరువు రామాలయం వీధి 10వ వార్డు ప్రభుత్వ ఎంపీపీ ప్రాథమిక పాఠశాల గుమ్మం ముందు చిన్నపిల్లలకు అందుబాటులో ప్రమాదపు అంచున కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ శీర్షికన ఇటీవల విశాలాంధ్ర దినపత్రికలో కథనం ప్రచురితమైంది. విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ పి కె టి పరమేశ్వరరావు స్పందించి పిల్లలకు విద్యార్థిని విద్యార్థులకు రోడ్డుపై వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా ప్రొటెక్షన్ గార్డులు ఏర్పాటుచేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె. ఆంజనేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆ ప్రాంత ప్రజలు విద్యుత్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ మెన్ సిహెచ్ నాని, శ్రీను, ప్రతాప్, టి. ప్రవీణ్, శ్రీను విద్యుత్ మరమ్మతులు చేశారు.

పుష్కరాలకు ప్రణాళికలు సిద్ధం : కలెక్టర్

విశాలాంధ్ర - ఏలూరు: జిల్లాలో గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలు 2027, జూన్ నెలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. పోలవరం, కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లో 29 స్నాన ఘట్టాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గత పుష్కరాల కన్నా రెట్టింపు ప్రజలు పుణ్య స్నానాలు ఆచరించే అవకాశం ఉన్న దృష్ట్యా,అందుకు తగిన విధంగా అదనపు స్నానఘట్టాలు ఏర్పాటు,ప్రస్తుతం ఉన్న స్నాన ఘట్టాల విస్తరణ, దుస్తులు మార్చిడి రూములు, టాయిలెట్లు, పూజలు నిర్వహించుకునేందుకు అవసరమైన ప్రదేశాలు, తదితర ఏర్పాట్లపై ప్రతిపాదనలు సమర్పించాలని, ఘాట్ల వారీగా చేయవలసిన పనులు, సౌకర్యాలపై ప్రణాళికలు రూపొందించి సమర్పించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్‌గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఎస్డిసి దేవకీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తరుణ్‌కు నంది అవార్డు

విశాలాంధ్ర-లింగపాలెం: ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న లింగపాలెంకు చెందిన మడుపల్లి తరుణ్‌కు రితిక ఫౌండేషన్ నంది అవార్డును బహూకరిం చింది. చిన్న తిరుపతి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో రితిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిత్యచారి, మాజీ ఎమ్మెల్యే గంటా మురళి ఈ అవార్డును ప్రదానం చేశారు. రెండేళ్ల కాలంలో తరుణ్ ఆధ్యాత్మికతకు సంబంధించి128 ప్రదర్శనలు చేశారు. ఒక్కొక్క ప్రదర్శన దాదాపు 7 గంటల పాటు నిర్వహించనున్నారు. చిన్న వయసులో ఆధ్యాత్మికతపై ఎక్కువ ప్రదర్శనలు చేసినందుకు గాను రితిక ఫౌండేషన్ తరుణ్ను నంది అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డు అందుకున్న తరుణ్ ను స్థానికులు అభినందిస్తున్నారు. నంది అవార్డు అందుకున్న ఈయనను ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వారు డివోషనల్ స్టేట్ కో చైర్మన్ గా,యూత్ డివోషనల్ కమిటీ చైర్మన్‌గా నియమించారు.



కాళ్లలో జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-కాళ్ల : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్పెషల్ సీసలిలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించడం అభినందనీయమని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ తెనాలి అశోక్ బాబు అన్నారు. సీసలి స్పెషల్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జి ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయు లచే తయారుచేయబడిన టీఎల్ఎం ప్రదర్శించారు. తదుపరి పిల్లలకు గణితం పట్ల ఆసక్తి కలిగేలా అనేక కృత్యాలు చేయించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల గణిత ఉపాధ్యాయులు జి. సూర్యనారాయణరాజు, టి. బాల బాలాజీ లను పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్. రవికుమార్ ఉపాధ్యాయులు బిఆర్ఎం కె.స్వామి, జి. రామకృష్ణంరాజు, ఎస్. విజయలక్ష్మి , ఎ.విజయలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు

మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర -నూజివీడు: నూజివీడు మండలం తుక్కులూరు, జంగంగూడెం గ్రామంలో సి సి రోడ్లు, జల్జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి ట్యాంకులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

సోమవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ప్రజలతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ం విశాఖపట్నంలో గూగుల్ సంస్థ, లక్ష్మీ మిట్టల్ ఉక్కు సంస్థ, రిలియన్స్ సంస్థ ద్వారా వేల కోట్ల ఫుడ్ ప్రోసెసింగ్ సంస్థలు,ఇలా పలు అభివృద్ధి సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రగతి సాధించిదన్నారు. ఈ కార్యక్రమంలో జంగంగూడెం సర్పంచ్ పొట్లూరి అంజనీ కుమారి, తెలుగుదేశం నాయకులు పొట్లూరి అశోక్, భాస్కర్, గోగినేని రాము తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ పేరుపై పార్టీల వైఖరి తెలియజేయాలి

విశాలాంధ్ర -చాట్రాయి : చంద్రబాబునాయుడు, జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్‌లు ఉపాధిహామీ పథకంలో మహాత్మాగాంధీ పేరు మార్చడంపై టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు తమ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు డిమాండ్ చేసారు. వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా చాట్రాయి సెంటర్లో సిపిఐ , లిబరేషన్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఉపాధిహామీ పథకం కొత్త జీవో కాపీలను తగలబెట్టారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు దోచి పెడుతూ వామపక్షాలు పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు యివి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం ఇచ్చే నిధులను తగ్గించి రాష్ట్రాలపై అదనపు భారం మోపుతున్నారని అన్నారు. కౌన్సిల్ సభ్యులు కొమ్ము ఆనందం మాట్లాడుతూ నోటి కాడ కూడు తీయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుంటే టిడిపి వైసిపి జనసేన పార్టీలు చోద్యం చూస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ నిరసన

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి తల లేని మొండెంగా తయారైందని సీపీఐ మండల కార్యదర్శి కారం దారయ్య అన్నారు. సోమవారం స్వర్ణ వారి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు .కొత్త చట్టం ద్వారా ఉపాధి అవకాశాలు దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. ఆధార్ నిబంధన కచ్చితంగా అమలు చేయడం లేదని సుప్రీంకోర్టుకు స్పష్టం చేసి ఇప్పటికే ఉపాధికి ఆధార్ లింకు, కొలతలతో వేతనాలు, బయోమెట్రిక్ ,జిపిఎస్ ను చట్టబద్ధం చేయడం కంటే పేదలను ఉపాధి హామీ నుండి తొలగించడం తప్ప మరొకటి కాదని విమర్శించారు .ఈ బిల్లుకు వ్యతిరేకంగా జాతీయ వ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పాల్గొని బిల్లు రద్దయి వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య మండల అధ్యక్షురాలు కారం బుజ్జి, మండల సమాఖ్య నాయకురాలు కారం చంద్రకళ, పురం ముత్తమ్మ, పోడియం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐకి వందేళ్ల చరిత్ర

పేరంపేటలో సీపీఐ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర- జంగారెడ్డి గూడెం : వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక విప్లవ రాజకీయ పార్టీ సీపీఐ అని ఆ పార్టీ జంగారెడ్డి గూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు తెలిపారు. జంగారెడ్డిగూడెం మండల పరిధిలోని పేరంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఖమ్మం పట్టణంలో జనవరి 18న జరగనున్న వందేళ్ళ వేడుకలకు మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిలపరెడ్డి వెంకటరెడ్డి, పేరంపేట శాఖ కార్యదర్శి కలపాల శ్రీరాములు, గద్దం శ్రీను, పెనుమాకల శివాజీ,కలపాల శ్రీను,కలపాల దుర్గయ్య, భీమడోలు గంగరాజు, దుర్గారావు,తాళ్ళూరి నాగరాజు, చిలంతలరాజుల తదితరులు పాల్గొన్నారు .

CHANGE OF NAME

I, DODDIPATLA CHANDRASEKHARA (New Name), S/O Venkateswara Rao, Previously Called DODDIPATLA CH M V V V PRASAD (Old Name), Resident of H.No:4-204, Garuvu Street, ADAVIKOALNU, Nidamarru Mandal, Eluru Dist., Pin-534198, ANDHRA PRADESH. I have changed my name from DODDIPATLA CH M V V V PRASAD (Old Name) To DODDIPATLA CHANDRASEKHARA (New Name) for all practical purposes.

తణుకు పురపాలక సంఘం
టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.TNK Mplty/1684/43/2025/E1 తేది : 22-12-2025

తణుకు పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ నిధులతో చేపట్టిన రూ.86.10 లక్షలు విలువగల 5 నెం.లు బిల్డింగ్ రిపేరు పనులు మరియు బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. సంబంధిత వివరములకు www.apeprocurement.gov.in వెబ్‌సైటు నందు ది.24-12-2025వ తేదీ నుండి చూడవచ్చును.

కమిషనరు, తణుకు పురపాలక సంఘం

వాయిదా పడిన దేవాలయ భూముల వేలం పాట

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి శ్రీ మదన గోపాల స్వామి ఆలయానికి చెందిన భూములుగా ఇటీవల జరిగిన రీ సర్వే లో గుర్తించబడ్డ 2య.32 సెంట్లు భూమి కి సోమవారం జరగాల్సిన కౌలు వేలం పాట వాయిదా పడిందని ఈవో నామా సూర్య ప్రకాష్ రావు తెలిపారు. తాళ్లపూడి లోని మదన గోపాలస్వామి ఆలయం భూములు పోచవరం లోగల 2.32 ఎకరాలు భూనికి వేలం వేయడానికి చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అర్చకులు వచ్చి ఇవి అర్చకులకు ఇచ్చిన ఈనాం భూములు అని తెలపడం తో కొద్ది సేపు అర్చకులు అధికారుల మధ్య వాగ్వివాదం జరిగింది. ఇటీవల రీ సర్వే లో ఈ భూములు వేలం ప్రకటన చేశారు. వివాదం కారణంగా వేలం వాయిదా వేసినట్టు ఈవో తెలిపారు.

విశాలాంధ్ర

తూర్పుగోదావరి జిల్లా

చైతన్యలో గణిత దినోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గణితానికి సంబంధించిన మోడల్స్ తో ఎక్స్పో నిర్వహించారు. సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏ.జి.యం పార్థసారధి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా విభాగాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వినూత్న మాట్లాడుతూ నిజజీవితంలో ప్రతి ఒక్కరికి గణితం ముఖ్యం అన్నారు. గణితంను జీవితంలో అన్వయించుకుంటూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమండ్రి : ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జంపేట గాంధీ విగ్రహం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం మతం ముసుగులో జిరాంజీ పథకంగా మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయంలో గ్రామీణ పేదలకు వలసల నుండి నివారణ కల్పిస్తూ ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే పేరుతో వికసిత్ భారత్ జిరాంజి పథకంగా పేరు మార్చి కేంద్రం వాటా 90% నుండి 60 శాతానికి కుదించడం ఉపాధి హామీ చట్టాన్ని రానున్న రోజులలో రద్దు చేసే ఆలోచనతోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉందని వారు పేర్కొన్నారు.

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె. రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రం వాటా పది శాతం నుండి 40 శాతానికి పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాలని, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడం ద్వారానే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. మోడీ ప్రభుత్వం జిరాంజి పథకాన్ని రద్దు చేసే వరకు వామపక్ష పార్టీలు కలిసొచ్చే పార్టీలను సంఘాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, సహాయ కార్యదర్శి పి. లావణ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీనువాస్, పి. త్రిమూర్తులు, సమితి సభ్యులు టి.నాగేశ్వరరావు, నల్ల రామారావు, జట్ల సంఘం అధికార బాడీ దేముడు బాబు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు : కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ జి. రామ్. జి గా మారుస్తూ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకునేది లేదని సీపీఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రకు నిరసనగా సోమవారం నిడదవోలు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేఖా భాస్కరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలుకు కేంద్రమే 90 శాతం నిధులు మంజూరు చేసేదని, రాష్ట్రాలు 10 శాతం మాచింగ్ గ్రాంటు ఇచ్చేవన్నారు.ఇప్పుడు కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతంగా చట్టం చేశారని ఇది రాష్ట్రాలపై పెను భారం పడుతుందన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ప్రశిస్తానన్న గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మౌనంగా ఉన్నారన్నారు. 6 వేల కోట్లు ఖర్చు పెట్టలేక మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్న చంద్రబాబు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎలా కొనసాగిస్తారో సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాముదూరి నాగేంద్ర వర ప్రసాద్, గన్నాబత్తుల సత్యనారాయణ,మండల కార్యదర్శి క్రొవ్విడి నాగరాజు, క్రొవ్విడి మస్తాన్,రామిశెట్టి సత్తిబాబు, పెంటపాటి వెంకటరావు, చోడిశెట్టి లోవరాజు, బద్ది సూరిబాబు, నంద్యాల వీర్రాజు, జల్లా వెంకటేశులు, కోసూరి శ్రీను, రొంగల శ్రీను, మామిడి సన్యాసిరావు,పాలవలస పరదేశినాయుడు, ఫిషర్ మెన్ కోఆపరేటివ్ అధ్యక్షులు ఖండవల్లి మాణిక్యం,కాకి అప్పలరాజు, పొలిమాటి తాతబ్బాయి,గాడి రవి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఫ్లెక్సీచించేసిన గుర్తు తెలియని వ్యక్తులు

విశాలాంధ్ర - కడియం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీ చింపివేసిన సంఘటన మండల కేంద్రమైన కడియం గ్రామంలో జరిగింది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పెంకే రామకృష్ణ కడియం మెయిన్ రోడ్డులోని ఆయన షాపు ఎదురుగా జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఫ్లెక్సీ ని చింపివేయడంతో, విషయం తెలుసుకుని అక్కడికి వచ్చిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు సంఘటన వివరాలను కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. సిఐ మాట్లాడుతూ ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌గా నాపై పోటీ చేసి గెలిచే దమ్ముందా

మాజీ ఎంపీ భరత్ విమర్శలకు కొయ్యల రమణ కౌంటర్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : తనపై కార్పొరేటర్‌గా పోటీ చేసి గెలిచే దమ్ము మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌కు ఉందా అని శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ సవాల్ విసిరారు. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విమర్శలు చేయడం అతనికి తగదని అన్నారు. తాను తప్పు చేసి ఉంటే అతను ఎంపీగా ఉన్న ఐదేళ్లలో తనపై కేసులు పెట్టించవచ్చు కదా అని ప్రశ్నించారు. పేకాట, కోడి పందాలు ఆడిస్తున్నట్టు అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. స్థానిక క్వారీ సెంటర్ లోని బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీ భరత్ రామ్ తనను వైసిపిలోకి రావాలని ఆహ్వానించడం, రెండు సార్లు మిథున్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లడం నిజం కాదా అని కొయ్యల రమణ ప్రశ్నించారు. కేసులు ఏమైనా ఉన్నాయా అని కూడా ఎంక్వైరీ చేయించిన విషయం నిజం కాదా అని కొయ్యల రమణ ప్రశ్నించారు. వైసిపిలో చేరేది లేదని చెప్పడంతో తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. ఎన్ని ఇబ్బందు లొచ్చినా ఆదిరెడ్డి కుటుంబంతోనే ఉంటానని చెప్పానని అందుకే కక్షగట్టి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. మీడియా సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు కేబుల్ మురళి, సందక లక్ష్మణరావు, కానేటి ప్రభుదాస్, బూరా కల్పన, పలివెల నవీన్ బాబు, బంగారు తాతారావు, ప్రభాకర్, ఏసురత్నం, పెద్దిబాబు, దేవాన రాజా, టైలర్ రాజు, బాలు, విజ్జన సుధాకర్, పల్లా ప్రకాష్, ఫొటో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రాజకీయ వారసులతో తెలంగాణ అస్తిత్వం కోల్పోయే ప్రమాదం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : తెలంగాణాను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటిస్తే ఆ రాష్ట్రం తెలంగాణాలో అస్తిత్వం కోల్పోయే ప్రమాదం ఉందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్త పరిచారు. తెలంగాణాలో కొంతమంది కేసీఆర్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఆ రాష్ట్రాన్ని కల్లోలిత ప్రాంతంగా మార్చే కుట్రలు చేస్తున్నారని, ఎందరో తెలంగాణా బిడ్డల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి నేడు కావలిసింది అభివృద్ధి , ఉద్యోగ , ఉపాధి మార్గాలని గ్రహించాలన్నారు. కేసీఆర్ బాటలో కుమార్తె కవిత , పృథ్వీరాజ్ వంటి కొంతమంది ఈ మధ్య కాలంలో సామాజిక విధ్వంసాలకు ఊతం ఇస్తూ సొంత ప్రయోజనాల కోసం తెలంగాణా ఉద్యమ పదాన్ని అడ్డుపెట్టుకుంటున్నారన్నారు. . కిరాయి మాటలతో, ఉన్మాద చేష్టలతో ప్రతి సమస్యకు ఆంధ్రోళ్ళు అని వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే తెలంగాణా పౌరులే వారికి బుద్ధి చెబుతారన్నారు. సభకు ఆర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డి వి రమణ మూర్తి, సిమ్మా దుర్గారావు, ఎమ్. డి హుస్సేన్, వర్ధనపు శరత్ కుమార్, వాడపల్లి జ్యోతిష్, దుడ్డే త్రినాద్, దోషి నిషాంత్, యర్రా బాల మురళి కృష్ణ, చల్లా సాంబశివరావు , మాసా సుభద్ర, మాసా అప్పాయమ్మ, పాండ్రంగి ఈశ్వర్, అడపా శేషగిరి, చల్లా అఖిల్ , తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఉన్నతికి తోడ్పాటు అందించాలి

- నేతలను కలిసిన జిల్లా అధ్యక్షులు బొడ్డు

విశాలాంధ్ర - రాజానగరం/సీతానగరం : టీడీపీ ఉన్నతికి ప్రతిఒక్కరు తోడ్పాటు అందించాలని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. రాజానగరం నియోజక వర్గం లోని బూరుగుపూడి పార్టీ కార్యాలయం నుండి తెలుగు తమ్ముళ్లతో కలిసి పార్లమెంట్ పరిధిలోని నిడదవోలు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావును, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును సోమవారం విడివిడిగా కలుసుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆయా గ్రామాల్లో పర్యటించి తెలుగు దేశం నేతలను కలుసుకున్నారు.పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు నడిపించాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ముఖ్యంగా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే కేశవరావు,నాయకులు తనకల నాగేశ్వరరావు, కాండ్రు శేఖర్,పోలిన పృథ్వీ ప్రసాద్, డాక్టర్ అట్రు రాజేష్, సోడసాని త్రిమూర్తులు,తోరాటి శ్రీనివాస్, పలివెల శ్రీను,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండాను ఆవిష్కరించిన రాజమండ్రి ఎంపి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : స్ఫూర్తి ప్రదాత 'వాజపేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా స్థానిక ఎంపి కార్యాలయంలో సోమవారం రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి నూతన బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, స్ట్రీట్ సెక్రటరీ బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి ,నర్సిపల్లి హారిక, అడబాల రామకృష్ణ,యనమల రంగబాబు ,అధికార లక్ష్మి, పరిమిరాధ, యానాపు యేసు ,కురగంటి సతీష్ , ఏపీ ఆర్ చౌదరి చౌదరి ,వీర వీరాంజనేయులు, తగరం సురేష్ ,నరేష్ కుమార్ యాదవ్, పదాల నాగరాజు, పై బోయిన సురేంద్ర,శ్రీవిద్య, జీవి రత్నారెడ్డి, కొల్లాపూర్ శీను,రాము సుబ్రహ్మణ్యం ,లలిత్ జెన్, హిర జెన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే టెక్నో పాఠశాలలో 150 గణిత ప్రాజెక్ట్స్ ప్రదర్శన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో చినకొండేపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్కే టెక్నో పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. ప్రసన్న రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు వి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 150 గణిత ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ప్రాజెక్టులు తల్లిదండ్రులను అబ్బురపరిచాయి. వీటిలో ప్రధానంగా మ్యాజిక్ స్క్వేర్స్ పజిల్ గేమ్స్ సందర్శకులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకత తీసుకురావడం కోసం ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం ఈ ప్రాజెక్టులు తయారు చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన గణిత ఉపాధ్యాయులను సత్కరించారు.

గణితం నిత్యజీవితంలో ఒక భాగమే

- ఆకట్టుకున్న దివ్య విద్యార్థుల పాజెక్టులు

విశాలాంధ్ర - రాజానగరం : గణిత శాస్త్రం అంటే నాలుగు గోడలు మధ్య నేర్చుకొనే సంఖ్యాపర శాస్త్రం కాదని మనవుని నిత్యజీవితంలో ఒక భాగమని దివ్య విద్యాసంస్థల చైర్మన్ బర్ల సత్యనారాయణ అన్నారు. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 138వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజానగరంలోని దివ్య విద్యా సంస్థల్లో మాథ్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు అందర్నీ అలరించాయి. దీనిలో భాగంగా ప్రాజెక్టు, పజిల్స్ లను విద్యాసంస్థలు చైర్మన్ పరిశీలించారు.తొలుత బర్ల సత్యనారాయణ మరియు గణిత అధ్యాపకులతో కలిసి గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం మీద పట్టు సాధించిన ప్రతి విద్యార్థి మిగతా అన్ని సబ్జెక్టుల్లో తప్పక విజయం సాధిస్తారని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,తల్లిదండ్రులు ,శ్రేయోభిలాషులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గ్రైండర్, మిక్సీ వితరణ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : సామాజిక బాధ్యతలో భాగంగా గిరిజన విద్యార్థుల సంక్షేమానికి సహకరించడం ప్రతి ప్రభుత్వ అధికారి కర్తవ్యమని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి పేర్కొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి, రూ.12,000 విలువ చేసే గ్రైండర్ మరియు మిక్సీని సోమవారం ఆమె విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించిన హౌసింగ్ పిడి నాతి బుజ్జి ముస్తాబు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. పరిశుభ్రత ఉంటే ఆరోగ్యం ఉంటుందని, ఆరోగ్యం ఉంటే ఆయుష్షు పెరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అనంతరం 10వ తరగతి విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడిని అధిగమించాల్సిన అవసరాన్ని వివరించారు. సమయాన్ని వృథా చేయకుండా, ప్రతిరోజూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడంతో పాటు పునశ్చరణ చేసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రైండర్ మరియు మిక్సీ వితరణ చేసినందుకు గాను విద్యార్థినులు, పాఠశాల యాజమాన్యం, జిల్లా అధికారి జ్యోతి తదితరులు హౌసింగ్ పీడీ నాతి బుజ్జిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ విద్యాధికారి కె.ఎన్. జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనపర్తి-బిక్కవోలు కెనాల్ రోడ్డుకు మరమ్మతులు ప్రారంభం

విశాలాంధ్ర - అనపర్తి: అనపర్తి నుండి బిక్కవోలు వరకు పూర్తిగా దెబ్బతిన్న కెనాల్ రోడ్డును అభివృద్ధి చేసేందుకు రూ.7.10 కోట్ల వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి శనివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ పనులు సంక్రాంతి నాటికి పూర్తవుతాయని, అప్పటికి ప్రయాణికుల ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఆయన తెలిపారు. సోమవారం అనపర్తి విక్టరీ బజార్ సమీపంలో తెనాలి రోడ్డు మరమ్మతు పనులు ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాజమండ్రి- కాకినాడ కెనాల్ రోడ్డులో భాగంగా అనపర్తి నియోజకవర్గ పరిధిలో బిక్కవోలు నుంచి అనపర్తి వరకు రహదారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక గ్రాంటుగా రూ.4.50 కోట్లు, మరో గ్రాంటుగా రూ.2.60 కోట్లుమొత్తం రూ.7.10 కోట్లను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, అస్తవ్యస్తంగా మారిన రహదారులను పునరుద్ధరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండలం, అనపర్తి టౌన్‌కు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

అబ్బురపరిచేలా గణిత దినోత్సవ సంబరాలు



విశాలాంధ్ర - సీతానగరం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సోమవారం గణిత దినోత్సవం సందర్భంగా అబ్బురపరిచే విధంగా వేడుకలను నిర్వహించారు. మండలంలో వివిధ పాఠశాలలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా గణిత దినోత్సవం జరుపుకున్నారు. వేదుళ్లపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ వి వి సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు గణిత శాస్త్రవేత్తలు ప్రత్యేక సంఖ్య అయిన 1729 ఆకారంలో మానవహారంగా ఏర్పడి అందరినీ అబ్బురపరిచారు. వివిధరకాల గణిత ప్రాజెక్టులను తయారు చేసి ఉపాధ్యాయుల మన్ననలు పొందారు. పలువురు మాట్లాడుతూ భారత దేశం సగర్వంగా చెప్పుకునే మహోన్నత వ్యక్తి శ్రీనివాస్ రామానుజన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి

'మీకోసం'లో అర్జీలు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రజలు తమకు ఎదురవుతున్న ఏ సమస్య అయినా పరిష్కారం కోసం 'మీకోసం'లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 18 అర్జీలు స్వీకరించామని తెలిపారు. 1100 కాల్ సెంటర్ ద్వారా నమోదు చేసిన అర్జీల స్థితిగతులను తెలుసుకునే అవకాశం కూడా ఉందని వివరించారు. అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు వారానికి రెండు సార్లు సంబంధిత శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి అర్జీపై సమగ్ర విచారణ జరిపి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సాయి ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీలు సొంత వనరులు సమకూర్చుకోవాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రతి పంచాయతీ సొంత వనరులు సమకూర్చుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని దేవరపల్లి ఎంపీపీ కెవికె దుర్గారావు, ఎంపీడీవో సిహెచ్ నాగార్జునరావు పేర్కొన్నారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ఆర్ జి ఎస్ ఏ ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి గ్రామపంచాయతీలకు సొంత ఆదాయ వనరులు సాంకేతిక వ్యూహాలపై కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సర్వే అసిస్టెంట్లకు విలేజ్ రెవెన్యూ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి సిబ్బంది, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఎంపీడీవో సిహెచ్ నాగార్జునరావు మాట్లాడుతూ పంచాయతీలు ముఖ్యంగా ఆదాయ వనరులు పెంపొందించుకోవటానికి చెరువుగట్లపై కొబ్బరి చెట్లు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎం ఓ టి వై రాణి డిప్యూటీ ఎంపీడీవో వై. రాజారావు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మండల పరిషత్ సూపరింటెండెంట్ జి.శాంతి, పంచాయతీ కార్యదర్శులు అమ్మిరాజు ఇమాన్, శ్రీనివాస్, వీఆర్వోలు, సర్వే అసిస్టెంట్‌లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

హేమస్మితకు సత్కారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి పొగాకు వేల కేంద్రం నిర్వహణ అధికారి హేమ స్మిత ను సోమవారం నాడు దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం రైతు సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. హేమస్మిత కేంద్ర పొగాకు బోర్డు ఉత్తమ వేలం నిర్వహణ అధికారిగా ఇటీవల గుంటూరులో పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ . విశ్వశ్రీ బోర్డు చైర్మన్ సిహెచ్ యశ్వంత్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం రైతులు ఘనంగా సత్కరించారు. పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పొగాకు వేలం నిర్వహణ అధికారిగా సమర్థవంతంగా వ్యవహరించి వేలం ప్రక్రియలో ఏ విధమైన పొరపాట్లు లేకుండా నిర్వహించారని ప్రశంసించారు. వేలం నిర్వహణ అధికారి హేమ స్మిత మాట్లాడుతూ వేలం పక్రియలో పొగాకు రైతులు కంపెనీ ప్రతినిధులు పొగాకు బోర్డ్ సిబ్బంది అధికారులు సహకారంతో తనకు ఈ అవార్డు లభించిందని తెలిపారు. ముఖ్యంగా ఈ సంవత్సరం వేలం ప్రక్రియ సజావుగా కొనసాగిందన్నారు. ముఖ్యంగా రైతులకు ఆమె సూచన చేస్తూ పరిమితి మించి పొగాకును పండించవద్దని, పొగాకు బోర్డు ఆదేశాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నేతలు యాగంటి వెంకటేశ్వర్లు, యాగంటి సాయిబాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కరటూరి శరత్, సుంకపల్లి మధుసూదనరావు, ఎం. రఘునాధరావు, టి. విజయ్ కుమార్, ఎస్. నాగేంద్ర, వల్లభనేని యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

సౌందర్య లహరి పారాయణ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరంలో సోమవారనాడు శివానందలహరి సౌందర్య లహరి పారాయణ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరంలో 26వ తేదీన వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు లక్ష హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహిస్తారని తెలిపారు ఉదయం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్య ధ్యాన మందిరం మహిళా కమిటీ సభ్యులు ఉప్పలపాటి పద్మావతి, నారాయణ లక్ష్మి, రాణి ,చావా లక్ష్మీ సునీత, చెరవూరి బేబీ, అంబటి జయలక్ష్మి, సుంకరకృష్ణ, జయంతి ఈలపోలు వెంకటరత్నమ్మ మహిళా భక్తులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కార తీరు నాణ్యతగా ఉండాలి

విశాలాంధ్ర - రాజమండ్రి : అర్జీదారులు తెలియజేసిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కారాన్ని వేగవంతంగా అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 25 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్‌కు సంబంధించి 8, రెవెన్యూకి సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 6, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 2, వార్డు సచివాలయాలకు సంబంధించి 5, మెప్మాకు సంబంధించి ఒకటి, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి రెండు ఉన్నాయి.

దివంగత మాజీ ఎంపీటీసీ ప్రకాశరావు సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - మామిడికుదురు : కుల మతాలకు అతీతంగా గుర్తింపు పొందిన దివంగత పాశర్లపూడి మాజీ ఎంపీటీసీ ఉప్పే ప్రకాశరావు సేవలు ఆదర్శనీయమని రాజోలు సీఐ నరేష్ కుమార్ అన్నారు. ప్రకాశరావు 6వ వర్ధంతి సందర్భంగా సోమవారం పాశర్లపూడి గ్రామంలో చింతలమెరకలో ఉన్న విగ్రహానికి నరేష్ కుమార్, పి గన్నవరం నియోజకవర్గం సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, మాజీ సర్పంచ్ నాగరాజు, దళిత చైతన్య వేదిక ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలు సేవా కార్యక్రమాలతో ఎంతో మందికి అండగా నిలిచిన మాజీ ఎంపీటీసీ ఉప్పే ప్రకాశరావు నేటితరం నేతలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఎంఈఓ చిక్కం ప్రసాద్, రాజోలు వైస్ ఎంపీపీ పొలమూరు శ్యామ్ బాబు, దళిత చైతన్య వేదిక ప్రతినిధులు బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, మొల్లేటి శ్రీనివాస్, బోణం బాబు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట మండలంలో రైతు సేవా కేంద్రాల్లో బ్యాంకుల్లో యూరియా అందుబాటులో ఉందని ఇది వైసీపీ నాయకులు సృష్టించిన కృత్రిమ కొరతే తప్ప యూరియా అందుబాటులోనే ఉందని టిడిపి నాయకులు తెలిపారు. కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు ఆధ్వర్యంలో యూరియాను రైతు సేవా కేంద్రాల ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ యూరియా కొరత లేదు. మండలంలో సొసైటీలో 750 బస్తాలు, రైతు సేవా కేంద్రాల్లో 650 బస్తాలు, డీలర్స్ దగ్గర 60 బస్తాలు అందుబాటులో ఉన్నాయి. రైతులు అధైర్య పడవద్దు. వైసీపీ నాయకులు చెబుతున్నట్లు ఊరియా ధర 265.50 పైసలు ధర మాత్రమే ఉంది. ఎక్కువ ధరకు అమ్మడం ఏ కేంద్రంలో కూడా జరగడం లేదు. ఇది రైతు ప్రభుత్వం రైతు విషయంలో పాదర్శకంగా వ్యవహరిచడంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, అలాగే అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలుగా ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరూ జై కూటమి ప్రభుత్వం అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్, కొత్తపేట టౌన్ పార్టీ అధ్యక్షులు వాసంశెట్టి సత్యనారాయణ,కొత్తపేట మండలం ప్రధాన కార్యదర్శి కడలి బీమా, వానపల్లి సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు పాలాబత్తుల సుబ్రహ్మణ్యం, అవిడి సొసైటీ అధ్యక్షులు సూరవరపు రామకృష్ణ, బూసి విష్ణుమూర్తి, పాలింగి ఆశీర్వాదం, చోడపనీడి భాస్కరరావు మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రగతి ఇంజనీరింగ్‌లో "జాతీయ గణిత దినోత్సవ" వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల మ్యాథ్మేటిక్స్ క్లబ్ వారు సోమవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామాజన్ జన్మదినో త్సవం సందర్భంగా తమ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు నిర్వహించి వారిలో ప్రతిభకనపరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారని కళా శాల ఛైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌వి హరనాథ్‌బాబు(డైరెక్టర్), ఎం సతీష్, వైస్ ప్రెసిడెంట్, డా కె సత్యనారాయణ(డైరెక్టర్ ఆకాడామిక్స్), డా జి నరేష్(ప్రిన్సిపాల్), విభాగాధిపతులు, ఉపాధ్యాయులు క్లబ్‌మెంబర్లు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు గణిత మేథావి రామానుజన్

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయుడు గణిత మేథావి రామానుజన్ అని పెద్దాపురం శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్, మ్యాథ మేటిక్స్ ప్రొఫెసర్ సంతానంలు అన్నారు. రామానుజన్ 138వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ ప్రకాష్ సంతానంలు మాట్లాడుతూ మేధావుల జీవిత చరిత్రలు చదివితే మంచి మార్గదర్శక సూచనలుంటాయన్నారు. అటువంటి మేథావుల్లో రామానుజన్ గణితశాస్త్రీయంగా సమాజానికి అందించి మార్గదర్శులయ్యారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని పూలమాలతో అలంకరించిన గణిత మేధావి రామానుజన్ విగ్రహానికి విజయ్ ప్రకాష్, ప్రొఫెసర్ సంతానం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కో ఆర్డినేటర్లు ప్రశాంతి, ఉషా చైతన్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్ర గాంచిన మహారాణి సేవలు అభినందనీయం

- సత్రం సేవలను మరింత విస్తృతం చేయాలి - ఎమ్మెల్యేలు, డిసిసిబి ఛైర్మన్

విశాలాంధ్ర - పెద్దాపురం : రాష్ట్ర చరిత్రలోనే పెద్దాపురం రాణి గుర్తింపు తెచ్చుకునే లాగ పాలక వర్గం శ్రమించా లని, ఆ దిశగా సత్రం సేవలను మరితం విస్తృతం చేయాలని పెద్దాపురం, జగ్గం పేట, ప్రత్తిపాడు, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు అన్నారు. పెద్దాపురం మహారాణి సత్రం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మట్టే ఆదినారాయణ నాగమణి ఆర్యవైశ్య సేవా సంఘం భవనంలో సోమవారం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత అన్న సత్రం వీధిలో గల మహారాణి సత్రం భవనంలో ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఛైర్మన్‌గా మట్టే శ్రీనివాసరావు, సభ్యు లుగా తమ్మన సత్యనారాయణ, కెవివి రమణి, వక్కలంక కళ్యాణి, మేడిశెట్టి వెంకటేష్, చొక్కాకుల గనిలక్ష్మి, వజ్రపు సవర్ణ, దాసరి శ్రీను, గుండేపల్లి సుధాకర్, నున్న భాస్కరరావు, దాకమూరి సుబ్బులక్ష్మిలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఈఓ జగన్మోహన్ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ మహారాణి సేవలను కొనియాడారు. ఆమె పేరున నిర్వహించే సత్రం సేవలను పాలకవర్గం మరింతగా మెరుగుపర్చాలన్నారు. నూతన పాలకవర్గాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వర రావు, శ్రీ లలితా ఇండస్ట్రీ ఎండీలు మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనివాసరావు, అదీప్‌బాబు, జనసేన జగ్గంపేట ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్‌తో పాటు ఆర్యవైశ్య సేవా సంఘం కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, కమిటీ సభ్యులు, ఆత్మీయ సభ్యులు, ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తొలుత మేధర వీధిలో మట్టే శ్రీనివాసరావు స్వగృహం నుంచి ఊరేగింపుగా ఆర్యవైశ్య సత్రానికి చేరుకున్నారు.

"మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా-డ్రైవెన్ అప్లికేషన్స్"పై వర్క్ షాప్

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం సొసైటీ ఫర్ డేటా సైన్స్ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో బిటెక్ ద్వితీయ సవత్సరం టేటా సైన్స్ విద్యార్థినీ, విద్యార్థులకు ఎం/ఎస్ రేవంత్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, హైదరాబాద్ వారి సహకారంతో డిసెంబర్ 22 మరియు 23వ తేదీలలో "మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా-డ్రైవెన్ అప్లికేషన్స్" అనే అంశం పై రెండు రోజులపాటు ఎక్స్‌పర్ట్ వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని కళాశాల ఛర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఇటువంటి నూతన టెక్నాలజీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజ నీర్లుగా తయారు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా సాగి అశ్వని ప్రియా, ఎఐ ఇంజనీర్ , మనుకొండ మేఘన, జూనియర్ డేటా ఎనలిస్ట్‌లు విచ్చేసారు. వారు మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా డ్రైవెన్ అప్లికేషన్స్ అనే అంశం ఉపయోగాలను వివరిస్తూ, మెషిన్ లెర్నింగ్ అనేది డేటాను విశ్లేషించి, డేటాలో ఉన్న నామూనాలను సంబంధాలను గుర్తించి, స్వయంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఎలా సహా యపడుతుందో వివరించారు. ఇది విద్య, వైద్యం, వ్యాపారం, బ్యాకింగ్ వంటి వివిధ రంగాలలో విస్తారంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మేనేజిమెంట్ ఎంవి హరనాథరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డైరెక్టర్ అకడమిక్స్ డా కె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి నరేష్, ప్రోగామ్ కో-ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గోదావరి
కాకినాడ జిల్లా

ఆప్కాస్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వర్తింపచేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో సోమవారం కాకినాడలో స్థానిక కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న ఆప్కాస్ పారిశుద్ధ్య కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలని, పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని, రిటైర్మెంట్ అయినా, మృతి చెందిన వారి కుటుంబాలకే వారసత్వపు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆప్కాస్ కార్మికులు సుదీర్ఘంగా 60 సంవత్సరాలు పాటు పని చేసిన వారి సర్వీస్‌ను ఉపయోగించుకుని వట్టి చేతులతో ఇంటికి పంపుతున్నారని, కనీసం వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన, రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో పారిశుధ్య కార్మికులను నియమించక లేకపోవడం వల్ల ఆ పని ప్రభావం ఉన్న కార్మికులపై పడుతుందని, ఉన్న కార్మికులచే వెట్టిచాకిరిచేయిస్తూ అదనపు పని భారం మోపుతూ పని పూర్తి చేయకపోతే వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. విస్తీర్ణ ప్రాంతాలు జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ కార్మికుల సిబ్బందిని పెంచాలని, డిప్యూషన్ పేరుతో నియమించిన సిబ్బందితో పారిశుధ్య పనులు చేయించకుండా కార్యాలయాల్లో పనులు పురవిస్తున్నారని దీనివల్ల పని కుంటుపడుతుందని ఆయన అన్నారు. ఇప్ప టికైనా ప్రజా ప్రతినిధులు కమిషనర్ జోక్యం చేసు కొని కాకినాడ కార్పొరేషన్ మెరుగైన పారిశుధ్యం కొరకు బట్టి అదనపు సిబ్బందిని నియమించి కార్పొరేషన్ మరింత అందంగా సుందరీకరించాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ సానిటేషన్ టాయిలెట్ కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని వారిని ఆప్కాస్‌లో విలీనం చేయాలని సంక్రాంతిలోపు పారిశుధ్య కార్మికులకు కొత్త బట్టలు మంజూరు చేయాలని అన్నారు. అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వరరావు, బంగారు రాజేష్, శ్రీనివాస్, నిమ్మకాయల ఈశ్వరరావు, బంగారు హరి కృష్ణ, కౌలు శ్రీను, ముద్దాడ కృష్ణ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- స్మార్ట్ సిటీ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఛైర్మన్ ఛాంబర్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : నియోజకవర్గ అభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్(సివిఎపి) యూనిట్‌కు సంబంధించి, కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఛైర్మన్ ఛాంబర్‌ను ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సమర్థవంతంగా గుర్తించి, వేగవంతమైన పరిష్కారానికి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడమే లక్ష్యంగా సివిఎపి యూనిట్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ యూనిట్‌ను ప్రత్యేక అధికారిగా అదనపు కమిషనర్ కెటి సుధాకర్ వ్యవహరిస్తుండగా, నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సివిఎపి టీమ్ సభ్యులు వడ్డి సూర్యకుమారి, బండారు జ్యోతి సుష్మ, పాలికా దేవిక, నంబారు సాయి పూజ, మహమ్మద్‌షబీనా ఉన్నారని, అలాగే యంగ్ ప్రొఫెషనల్ మేచినేని దివ్యరాణి వ్యవహరిస్తున్నారన్నారు. నూతనంగా ప్రారంభమైన ఛైర్మన్ ఛాంబర్ ద్వారా నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా ఫిర్యాదులు, యాక్షన్ ప్లాన్ యూనిట్ మరింత సమర్థవంతంగా పర్యవేక్షించనున్నట్లు ఎమ్మెల్యే వనమాడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ కమిషనర్ ఎస్‌వివి సత్యనారాయణ, అదనపు కమిసషనర్ కెటి సుధాకర్, ఎస్ఇపి వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డిసిసి కృష్ణారావు, టిపిఆర్ఓ శైలజ పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన అవసరం : సిడిపిఓ పూర్ణిమ

విశాలాంధ్ర - జగ్గంపేట : బాల్ వివాహ ముక్త్ భారత్ వందరోజుల సదస్సులలో భాగంగా జగ్గంపేటలోని జిల్లా పరిషత్ స్కూల్‌లో సిడిపిఒ, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ పూర్ణిమ మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల అనేక నష్టాలకు గురవుతారని సవివరంగా విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. ఆరోగ్య రిత్యా బాలలు పలు ఇబ్బందులకు గురయ్యే పరిస్థితిని ఆమె ముక్తకంఠంతో అవగాహన పరిచారు. బాల్య వివాహాలపై వచ్చే ఏడాది మార్చి ఎన్నో తేదీ వరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బాల్య వివాహ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దిలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యారంగ సంస్థలలో నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు పూర్తి కాకుండా, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపియు కౌన్సలర్ దుర్గారాణి, సూపర్‌వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు పారాలీగల్ అప్పల కొండ, లక్ష్మి, ప్రధానోపాధ్యాయులుమూర్తి, చక్రవర్తి, ఉపాధ్యాయయులు, మహిళా పోలీసులు విజయ లక్ష్మి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

'పూజారిపాలెం' గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ చేయండి

కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట మండలం, పలివెల శివారు పూజారిపాలెం గ్రామం స్వతంత్రం వచ్చిన దగ్గరనుంచి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. పూజారిపాలెం గ్రామంలో సరైన రోడ్లు, సరైన డ్రైనేజ్, సరైన విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు లేవు. ముఖ్యంగా పూజారిపాలెం గ్రామానికి గుర్తింపు అనేది లేదు అని ఆ గ్రామ యువత, పెద్దలు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ టి నిశాంతికి వినతి పత్రం అందజేశారు. గ్రామ యువత మాట్లాడుతూ పలివెల పంచాయితీ దగ్గర నుంచి పూజారిపాలెం గ్రామానికి దూరం ఐదు నుంచి ఆరు కిలోమీటర్లు. ప్రజలు పంచాయితీ వద్దకు వెళ్లాలంటే అంత దూరం వెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉంటుంది అని అన్నారు. పూజారిపాలెం గ్రామ ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను, కుళాయి పన్ను, డ్రైనేజీ పన్ను, గ్రంథాలయం పన్నులు చెల్లిస్తున్నారు. అలాగే కరెంట్ బిల్లులు, ఇతర టాక్స్‌లు, రెవెన్యూకి సంబంధించిన స్లాంప్ డ్యూటీలు చెల్లిస్తున్నారు. కావున మా గ్రామ అభివృద్ధి కొరకు అలాగే మా గ్రామ గుర్తింపు కోసం పూజారిపాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు. గ్రామంలో 1,100 ఓటర్లు 1500 జనాభా కలరు అని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక పంచాయితీ ఏర్పాటు చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ టి నిశాంతి సానుకూలంగా స్పందించి మీకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పొనుగుపాటి విద్యాసాగర్, చిత్రపు దుర్గారావు, బీఎస్పీ నాయకులు కాంద్రేగుల గంగరాజు, బీఎస్పీ కొత్తపేట మండల వైస్ ప్రెసిడెంట్ విజ్ఞేశ్వరపు మునీంద్ర, సాక రాజు, పొనుగుపాటి రాంబాబు, పొనుగుపాటి శివకృష్ణ, పొనుగుపాటి విశ్వనాథం, అంబటి ధర ప్రసాద్, కఖిలే చినబాబు, పమ్మి పోలురాజు, నేతల దావీదురాజు, మానుకొండ నాగరాజు, పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

విద్యాబాల మందిర్‌లో శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కొత్తపేట : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్‌లో రామాను జన్ 138వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల కర స్పాండెంట్ రామోజు అనురాధ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఈరోడ్ రామానుజన్ జన్మించారు. చిన్న వయస్సులోనే గణితంలో అద్భుతమైన ప్రతిభ చూపారు. త్రికోణమితి ఇతర గణిత శాస్త్ర అంశాలను స్వయంగా నేర్చుకున్నారు. సొంతంగా సిద్ధాంతాలు రూపొందించారు. సంఖ్యాశాస్త్రం, విశ్లేషణ అనంత శ్రేణులు వంటి రంగాల్లో అపారమైన సేవలు అందించారు. 1729 సంఖ్య యొక్క ప్రాముఖ్యతను వివరించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రపంచ గణిత మేథావి 32 సంవత్సరాల వయస్సులో మరణించారు. ఆయనకు ఎంతో ఇష్టమైన "1929" ఆకారంలో మా విద్యార్థులు కూర్చోన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, గణిత ఉపాధ్యాయుడు కుసుమ సుధాకర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - రాజోలు : పొన్నమండ శ్రీ రామకృష్ణ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, అప్పారి శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పాల్గొని పదవ తరగతి విద్యార్థు లకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. తొలుత జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గణిత దినోత్సవ రోజున విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం చాలా సంతోషంగా ఉంది. స్టడీమెటీరియల్ ను టెన్త్ విద్యార్థులు చదివి మంచి మార్కులు సాధించి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, బాబు, రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్రపూర్వకంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టారని ఈ వర్గీకరణ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు అన్నారు. స్థానిక సూర్యరాయ గ్రంథాలయ ఆవరణంలో స్వర్గీయ పీవీ రావు 20వ వర్ధంతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు గుబ్బల రాజు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పివి రావు చిత్రపటాలకు మాల మహానాడు నాయకులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా పిఠాపురం నుండి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రతి విద్యార్థి గణితంలో ఒక రామానుజం కావాలి

విశాలాంధ్ర - సామర్లకోట : గణితం లేని సమాజాన్ని ఊహించలేమని, గణిత ప్రాముఖ్యత గుర్తెరిగి ప్రతి ఒక్కరు లెక్కల్లో ప్రావీణ్యత సంపాదించి ఆశించిన రంగంలో ఉన్నతి స్థితిని పొందాలని, సామర్లకోట ఎంఈఓ పి పుల్లయ్య, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామ కృష్ణలు పేర్కొన్నారు. స్థానిక పిఎంశ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంలో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామ కృష్ణ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. రామానుజన్ 138వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ పి పుల్లయ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్ఎంసి ఛైర్మన్ అక్కిన చక్రధర్‌లు పాల్గొన్నారు. తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల గణిత ప్రాజెక్టులు ఎంతగానో అలరించాయి. శకుంతలదేవి వేషధారణ, మ్యాజిక్ స్క్వేర్ డాన్స్, క్విజ్ పోటీలు, వ్యాస, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు మెడల్స్ ను ప్రశంస పత్రాలును అందచేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ అక్కిన చక్రధర్, మ్యాథ్స్ టీచర్లు బిఆర్ఎస్ శివకుమార్, టిఎస్ పద్మావతి, పి నిర్మల, సయ్యదున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ గణిత పరిశోధన ప్రవృత్తి ఒక అద్భుతం

విశాలాంధ్ర - అమలాపురం : గణితంలో రామానుజన్‌కు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు వంటి గణిత విభా గాల్లో విశేషమైన కృషి చేశారు. అప్పట్లో పరిష్కారం కావు అనుకున్న సమస్యలకు పరిష్కారాలు కనుగొన్నాడు. ఈయనలోని గణిత పరిశోధనా ప్రవృతి ఒక అద్భుతం. ఆయనలో అది ఏకాంతంగానే అభివృద్ధి చెందింది. ఆయన జీవించినది కొద్ది కాలమే అయినా మొత్తం మీద 3900 ఫలితాలు రాబట్టాడు" అని కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సివి సర్వేశ్వరశర్మ అన్నారు. సోమవారం ఉదయం జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా సివి రామన్ స్కూల్లో ఏర్పాటు చేసిన కోనసీమ సైన్స్ పరిషత్ 2927 మహాసభలో సర్వేశ్వర శర్మ విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. రామానుజన్‌లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్డీ, అసలు తాను గణితశాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజన్‌ను కనుగొనడమే అని వ్యాఖ్యానించడం గొప్ప విషయం" అని సభను ప్రారంభించిన స్కూల్ డైరెక్టర్ రవణం వేణుగోపాలకృష్ణ గుర్తు చేశారు. రామానుజన్ సంఖ్య అయిన 1729 ఒక ప్రత్యేకమైన నెంబర్. రెండు సంఖ్యల ఘనాలను, రెండు విధాలుగా కలిపి తీసుకువచ్చే కనిష్ఠ సంఖ్య ఇది అని చెప్పడమే గాక 1729=12 3 ం 1 3 =10 3 ం 9 3 అని వివరించారు" సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ బి కేశవరావు 1912లో అప్పటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజైన డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించారు" అని తెలియజేశారు. స్కూల్ కరస్పాండెంట్ రవణం సత్యకుమార్. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాంతినికేతన్‌లో మాథ్స్ డే

విశాలాంధ్ర - రాజోలు : పొదలాడ శాంతినికేతన్ పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బేతినీడి నాగరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థుల చేత గణిత ఆటలు ప్రదర్శనలు, సృజనాత్మకత ప్రాజెక్టులు నిర్వహించారు. విద్యార్థులు రామానుజన్ పుట్టిన సంవత్సరం 1729 ఆకారంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకుని వివిధ రంగాల్లో ప్రతిభను కనబర చాలని అన్నారు. గణితం అంటే సమస్య కాదు సాధన అనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకుని గణితంలోని మెళకువలను గ్రహించి ప్రతి విద్యార్థీ గణితంలో ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బీ ప్రసన్న లక్ష్మి, ప్రిన్సిపాల్ కెవివి సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధం పల్లంరాజు

విశాలాంధ్ర - అమలాపురం : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అమలాపురానికి చెందిన గంధం పల్లంరాజును నియమిస్తూ పార్టీ అధినేత, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారిచేసారు. వారినీ ఘనంగా సన్మానించిన మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, బిజెపి పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మండేలా నాగవెంకటప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు కొమ్ములు సురేష్, టిడిపి సీనియర్ నాయకులు రాయపరెడ్డి రాజా, మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా చిట్టిబాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆడపా శ్రీను, అత్తిలి వెంకటేశ్వరరావు, తాటికాయలు సుధీర్, బావిశెట్టి నాగబాబు, తదితరులు అభినందనలు తెలిపారు.

దీప్తి విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర - మామిడికుదురు : విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్) వారి ఆధ్వర్యంలో ఆదివారం కాకినాడలో నిర్వహించిన 4వ ఇన్విటేషనల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో దీప్తి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని విద్యా సంస్థల కరెస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ అన్నారు. జూనియర్ విభాగంలో కె శ్యామ్‌శ్రీ, కె తనిష్క, సిహెచ్ కార్తికేయ, సిహెచ్ ఎస్ఎస్ మణికంఠ, ఓ మనోజ్ఞలు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యక్కలదేవర నాగన్నబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

పూలే విగ్రహ ప్రతిష్ట కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - మామిడికుదురు : మామిడికుదురు మండలం మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ ఏర్పాటుకు కార్యాచరణ చేస్తున్నామని కమిటీ అధ్యకులు బొక్కా వీర వేంకటేశ్వర రావు తెలిపారు. సోమవారం మామిడికుదురు బీసీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో విగ్రహ ప్రతిష్ట కమిటీను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మొల్లేటి శ్రీనివాస్, కన్వీనర్ గా నయనాల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా పెదసింగు లక్ష్మీనరసింహ స్వామి, జాలెం సుబ్బారావు, మానేపల్లి రామకృష్ణారావు, పడవల మహేష్, ప్రధాన కార్యదర్శిగా నూటికుర్తి సత్యనారాయణ, కార్యదర్శులుగా నల్లి శ్రీనివాస్, కోటిపల్లి సాయిబాబు, మామిడిశెట్టి శివరామ ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా చిట్టూరి గణేశ్వరరావు, ట్రెజరర్‌గా గుబ్బల శారదను ఎన్నుకున్నారు.

మత్స్యకార యువకులకు ఫుడ్ పాయిజన్

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఉప్పాడ గ్రామానికి చెందిన మత్స్యకార యువకులకు ఫుడ్ పాయిజన్ అవ్వడంతో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం వంకకాలేబు, ఓసిపల్లి సంతోష్, పల్లెటి స్టాలిన్, ఉమ్మిడి జాన్, గోశల పీటర్ పాల్, రాచపల్లి ప్రసాద్, గోశల ప్రసాద్, కోడా నాగేంద్రలు లోడింగ్ ప్యాకింగ్ పనిచేసేందుకు ఆదివారం భైరవపాలెం వెళ్లారు. భోజన సమయంలో తాళ్లరేవులో ఒక హోటల్లో బిర్యాని తిని ఉప్పాడ గ్రామానికి చేరుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుండి విరోచనాలు, వాంతులు అవ్వడంతో కుటుంబ సభ్యులు పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పిఠాపురం వైసిపి ఇన్చార్జ్ వంగా గీత, నాయకులు ఆనాల సుదర్శన్ బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

అద్దె బకాయిలపై కఠిన చర్యలు

జ్యోతులు మార్కెట్‌లో 9 మున్సిపల్ షాపులు సీజ్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అద్దె బకాయిలు చెల్లించని వ్యాపారులపై నగరపాలక సంస్థ కఠిన చర్యలు చేపట్టింది. సోమవారం జ్యోతులు మార్కెట్లోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దె బకాయిలు ఉన్న తొమ్మిది షాపులను కార్పొరేషన్ రెవెన్యూ విభాగం సీజ్ చేసింది. నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ సిబ్బంది జ్యోతులు మార్కెట్‌లోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో అద్దె బకాయి ఉన్న షాపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ అద్దె బకాయిలను తక్షణమే చెల్లించని పక్షంలో ఇలాంటి చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు, నిబంధనల అమలులో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ విజయ్ కుమార్‌తో పాటు ఇతర కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ పేరు తొలగించటం దుర్మార్గం

- ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్రలు

విశాలాంధ్ర - అమలాపురం : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మహాత్మా గాంధీ పేరును తొలగించి జి రామ్ జి అనే పేరు చేర్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్షాలు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నీరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి ఉపాధి హామీ చట్టాన్ని ఎలా నిర్వీర్యం చేయాలఅని ఆలోచిస్తూ ఉందని చివరకు ఆ పథకాన్ని రద్దు చేయడానికి సరికొత్త స్కీమును ప్రవేశపెట్టడం అని ఆయన అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడమే పనిగ పెట్టుకుని ప్రతి బడ్జెట్ నందు నిధుల కోత పెడుతూ నేడు ఏకంగా మహాత్మా గాంధీ చివరకు నేడు ఏకంగా గాంధీ పేరు తొలగించి జి రామ్ జి అని పేరు చేర్చి మతపు రంగు పులుమే ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 125 రోజులకు పని పెంచినట్లు కేంద్రం చెబుతున్న అందుకు తగ్గ నిధులను కేటాయించలేదని వారన్నారు. గ్రామీణ పేదలకు వలసల నివారణకు ఎంతగానో ఉపయోగపడినా ఈ చట్టాన్ని గాంధీ పై ఉన్న ద్వేషన్ని వెలుగుచుతూ బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేస్తుందని వారు దుయ్యబట్టారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో మరింత ఉధృతంగా కేంద్రం మీద ఒత్తిడి తెస్తామని వారు హెచ్చరించారు. గత నాలుగు నెలలుగా పనులు చేసినటువంటి కూలీలకు వేతన బకాయిలు వేల కోట్ల రూపాయలు ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్, ఎన్ బలరాం, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రరావు, సిపిఐ నాయకులు చెల్లుబోయిన తాతారావు, దొండపాటి గట్టురాజు, డి భానోజీ, డి చిట్టిబాబు, వి చిట్టిబాబు, పౌర హక్కుల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కార్యదర్శి బాబురావు, జిల్లెల్ల మనోహర్, మాల మహానాడు జిల్లా నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మణ్, వీర ప్రసాద్, ఉండవల్లి గోపాల రావు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలలో వైసీపీ నేత మురళి రాజు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని ధర్మవరం గ్రామంలో జెరూషలేము ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ రాజు మాట్లాడుతూ క్రీస్తుబోధనలు నేటి ప్రపంచానికి అవసరమని, మానవాళికి ప్రేమ, దయ, కరుణ పంచిన మహనీయుడన్నారు. కుల, మత వర్ణ విభేదం లేకుండా సేవా భావంతో మెలగడమే క్రైస్తవమన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.సంఘ సభ్యులు మురళి రాజును సన్మానించారు. క్రిస్మస్ వేడుకలకు ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి రూ.5 వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు బిషప్ డా ఇమ్మానుయేల్ మూసా, సంఘ దైవజనులు, జె ఫిలిప్ కుమార్, సంఘ కార్యవర్గం అధ్యక్షులు నాని బాబు, కార్యదర్శి ఆరుగుళ్ళ లోవరాజు, ట్రెజరీ పలివెల శ్రీను, సంఘ పెద్దలు కాపరపు బుజ్జిబాబు, దేవదానం, సుబ్బారావు, వార్డు మెంబర్ శ్రీను, బూర తాతాజీ, శ్రీమంతుల జోగిబాబు, బూర రాజా, దూలపల్లి మనీష్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

కవి సమ్మేళనంలో చిక్కాల రవిశంకర్‌కు సన్మానం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణం వడ్డె గూడెంలోని వేమన కోనసీమ రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో జరిగిన శ్రీ శ్రీ కళా వేదిక కోనసీమ నిర్వహించిన రచయితల సంఘం 160వ జాతీయ శతాధిక కవి సమ్మేళనానికి చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా అమలాపురానికి చెందిన కవి సమ్మేళన సభ్యుడు చిక్కాల రవి శంకర్‌కి కవి సమ్మేళనంలో, ఏపిఎస్‌పిఫ్ ఎస్పీ డాక్టర్ కొండా నరసింహారావుతో సత్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లా నరసింహమూర్తి, బివివి సత్యనారాయణ, గున్నేపల్లి భీమ శంకరం, బాలర్జున, కడలి సత్యనారాయణ, నిమ్మకాయల సురేష్, ఉండ్రుబాబ్జి, నరసింహారావ రవిశంకర్‌ను అభినందించారు.

ఉపాధి హామీ పేరు మార్చడం దారుణం

కలెక్టరేట్ ఎదుట సీపీఐ, సిపిఎం ప్రజాసంఘాల ధర్నా

విశాలాంధ్ర - అమలాపురం : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జి రామ్ జి పథకంగా మార్చి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా సోమ వారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచితమైన చర్య మూలంగా కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని, బిజెపి భక్తుల పేర్లు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి పెట్టడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే మీ పేర్లను తొలగించి యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, మోడీ నాయకత్వాన్ని బీజేపీ ప్రభుత్వం ప్రముఖుల పేర్లతో ఉన్న పథకాలను తొలగించి బిజెపి పథకాలు మార్చేం దుకు కుట్ర చేస్తోందని విమర్శించారు. ఏఐటీయూసీ నాయకులు ఉండ వల్లి గోపాలరావు, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

హక్కులు బాధ్యతలపై అవగాహన పెంపొందించాలి

- జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో జాయింట్ కలెక్టర్ నిషాంతి

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : ప్రతి వినియోగదారుడు వారి హక్కులు బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి పిలుపునిచ్చారు. సోమవారం సమనసలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరిం చుకొని వినియోగదారుల అవగాహన సదస్సును జిల్లాస్థాయి అధికారులు పాఠశాల విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులు, సేవ లను పొందే హక్కు ప్రతి వినియోగదారుడికీ ఉందని అదే విధంగా సరైన సమాచారం తెలుసుకుని, బిల్లులు తీసుకుని, మోసాలకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండటం వినియోగ దారుని బాధ్యత అన్నారు. వినియో గదారుల హక్కులు, ఫిర్యాదు పరిష్కార విధానాలు, డిజిటల్ లావాదేవీలలో భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అవగాహన కలిగిన వినియోగదారుడే శక్తివంతమైన వినియోగదారుడు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ హక్కు లను తెలుసుకుని, బాధ్యతాయుతంగా వ్యవ హరించాలన్నారు. వినియోగదారులకు మోసాల నుండి రక్షణ, న్యాయం పొందే మార్గాలు తెలియజేయాలన్నారు. వినియోగదారులకు తమ ఉన్న హక్కుల ద్వారా సురక్షిత ఉత్పత్తులు, సమాచారం, ఎంపిక, ఫిర్యాదు పరిష్కారం తెలియజేసి, మోసాలు, లోపాలు గుర్తించే అవకాశం పై ఈ వారోత్సవాల ద్వారా అవగాహన పెంపొందించాలన్నారు. డిఆర్ఓ కే మాధవి ప్రసంగిస్తూ డిజిటల్ ఫిర్యాదుల పరిష్కారం వంటి ఆధునిక సాంకే తికతలపై దృష్టి సారించాలన్నారు. పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి విద్యార్థులను జాగృతం చేయాలన్నారు. ఫోటో ప్రదర్శనలు, సమావేశాల ద్వారా హక్కులను వివరించాలన్నారు. వినియోగదారులు కొనుగోళ్లలో మేల్కొని, వస్తు వుల నాణ్యత, ధరలు తనిఖీ చేసుకోవాలన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ ఉదయ భాస్కర్ ప్రసంగిస్తూ వినియోగదారులు తూకాలు, కొలతల్లో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. రైతులు వినియోగించే ఎలక్ట్రానిక్ కాటాలను సంవత్సరానికి ఒకసారి లీగల్ మెట్రా లజీ శాఖ ద్వారా సీలింగ్ చేయిం చుకోవాలని సూచించారు. తూకం లేదా కొలతల్లో తేడాలు ఉంటే మోసాలపై వెంటనే సంబంధిత అధికారులకు, లేదా 1967 లేదా 1915 నం బర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. అధికారులు పలు దుకా ణాల్లోని ఎలక్ట్రానిక్ కాటాలు తనిఖీలు నిర్వహిస్తూ కచ్చి తత్వంతో ఉండేటట్లు, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోవాలన్నారు. తూనికలు కొలతలు శాఖ నియంత్రణ అధికారి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వినియోగ దారులు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఎలక్ట్రానిక్ కాటాలు తూకాలు సక్రమంగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య మాట్లాడుతూ కొనుగోలు చేసిన పదార్థాలు తాజాగా ఉన్నాయా లేదా కాలం చెల్లిందా అనేది పరిశీలించాలన్నారు. జిల్లా రవా ణా అధికారి డి శ్రీనివాసరావు రహదారి భద్రత పట్ల స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని చేసి ఐదుగురు ఉపాధ్యా యులకు హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కోకోపేట్ చైర్మన్ అరిగెల బలరాంమూర్తి శ్రీనివాస్, నగేష్, బీవీ సత్య నారాయణ, అభిరాంలను సన్మానించారు. 24 మంది విద్యా ర్థులకు బహుమతి ప్రదానం చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా 5000 3000, 2000 నగదు మరియు ప్రశంసా పత్రాలు జాయింట్ కలెక్టర్ చేతుల మీదు గా బహుకరించారు. తూనికలు కొలతలు శాఖ వైజ్ఞానిక ప్రదర్శనను ఆహ్వానితులందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ సేల్స్ ఆఫీసర్ శ్రీనివాస ప్రణతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించటమే లక్ష్యం

- విస్తృత స్థాయిలో ప్రజా పిర్యాదుల స్వీకరణ
- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో ప్రజా పిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. సోమవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంచార్జ్ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ నుండి 41వ డివిజన్ వరకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో కమిషనర్‌కు తెలియజేశారు. మొత్తం 200 మందికి పైగా అర్జీదారులు పట్టాల కోసం, పెన్షన్లు, డ్రైనేజీ శానిటేషన్ వంటి పలు సమస్యల పై తమ పిర్యాదులు సమర్పించగా, ప్రతి సమస్యపై సంబంధిత శాఖాధికారులతో తక్షణమే సమీక్ష నిర్వహించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు చేరువగా ఉండే పరిపాలన విధానమే నిజమైన పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ప్రజాపాలనలో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించడంలో ఇలాంటి ప్రజాదర్బార్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సమస్యల పరిష్కారం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే మంగళవారం రేచర్ల్పేటలో 4, 5, 6, 7, 8 డివిజన్లకు సంబంధించి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఏఎంజీ స్కూల్‌లో 9వ డివిజన్ నుంచి 13వ డివిజన్‌లకు సంబంధించిన ప్రజాదర్బార్ కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతాయుత పరిపాలనకు ఈ కార్యక్రమాలు దిశానిర్దేశం చేస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, టీపీఆర్‌వో శైలజ, ఈఈ కనకారావు, ఏసీపీ శ్రీధర్, విద్యుత్ శాఖ ఈఈ, హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు స్వామివారి వసంత మండపంలో కళ్యాణం, అష్టోత్తర పూజలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. చందన సరూపుడైన వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఈ ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, ఆరిపాక వాస్తవ్యులు రావడ రవికుమార్, అనురాధ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.53,786/-లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి సూర్య చక్రధరరావు, పులపర్తి రాంబాబు వర్మ, ఆర్ శ్రీనివాస్, సిబ్బంది, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర - రాజోలు : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మలికిపురం మండలం విశ్వేశ్వరయపురం వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ నెంబర్ 1729 ఆకృతిలో మానవహారంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు గణితం పై ఆసక్తిని పెంచే విధంగా ఉన్నాయి. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణ, తార్కిక ఆలోచన, సమస్యా పరిస్కార శక్తి, సృజనాత్మక గణిత అధ్యయనం వలన అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు కె శ్యాం ప్రసాద్, అరుణ, ఫణిలక్ష్మి, లలితలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర - రావులపాలెం : అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ ఇన్చార్జ్ ఆర్ఐ నరేష్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల అర్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గణితం ద్వారా భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన శ్రీనివాస్ రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవటం మన దేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. చిన్నవయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభ కనబరిచి కఠినమైన గణిత సమస్యలను సులభతరమైన రీతిలో ఎలా నేర్చుకోవాలో తెలియపరచిన గొప్ప మహనీయులు శ్రీనివాస రామానుజన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేత శ్రీనివాస్ రామానుజన్ తెలియజేసిన గణిత సంబంధిత ప్రాజెక్టుల ప్రదర్శన అత్యంత ఆకర్షణీయముగా నిలిచింది. ఈ కార్యక్రమములో అకడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇన్చార్జ్ వైఎస్ఎన్ మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇన్చార్జి కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి గణిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

యువతరాన్ని గణితంవైపు ప్రోత్సాహించాలి

విశాలాంధ్ర - పెదపూడి : యువతరాన్ని గణితంవైపు ప్రోత్సాహించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ-1, ఎంఈఓ-2 జి విశ్వనాథం, సీవీవీ సత్యనారాయణ అన్నారు. పెదపూడిమెయిన్ ప్రాథమిక పాఠశాల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి విశ్వనాథం, సత్యనారాయణ, స్థానిక ఆధ్యాత్మికవేత్త, సేవా తత్పరుడు, మెడికల్ షాపు నిర్వాహకుడు చందవోలు వెంకటరామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా గణిత మేధావిశ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఆనంతరం సైన్స్ఫెయిర్ నిర్వహించారు. అతిథులు సైన్స్ ఫెయిర్ తిలకంచారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రపంచ గణితమేధావిగా పేరు గాంచిన శ్రీనువాస రామానుజన్ దేశానికి చెందిన వ్యక్తి కావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు సాధరణ కుటుంబంలో 1877లో తమిళనాడులో జన్మించారన్నారు. చిన్న వయసులోనే గణితంలో ఆసాధరాణ ప్రతిభ కనభరిచారన్నారు. గురువులు లేకుండానే మనసులో గణిత సూత్రాలను కనుగొన్న మేధావి రామానుజన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివరామ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : జ్యోతుల నవీన్

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన జ్యోతుల నవీన్ కుమార్ గారు సోమవారం ఉదయం తన కృతజ్ఞతా పర్యటనను అత్యంత ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తన సామర్థ్యంపై నమ్మకంతో వారు ఇచ్చిన ఈ అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించి, జిల్లాలో పార్టీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పర్యటన ప్రారంభానికి ముందు జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులు తీసుకున్న నవీన్ కుమార్, అనంతరం అన్నవరం రత్నగిరి సత్యదేవుని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం తర్వాత వాహనాలతో భారీ కార్ల ర్యాలీగా బయలుదేరిన ఆయనకు జిల్లావ్యాప్తంగా కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. "పార్టీ అధికారంలో లేనప్పుడు, కష్టకాలంలో నియోజకవర్గ ఇంచార్జ్‌లను సమన్వయం చేసుకుంటూ, వారి పూర్తి మద్దతుతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించాము. ఆ పోరాట పటిమను గుర్తించే చంద్రబాబు, లోకేష్ ఈ పదవిని తనకు కట్టబెట్టారు" అని నవీన్ కుమార్ కొనియాడారు. ర్యాలీలో భాగంగా జిల్లాలోని ఎమ్మెల్యేలను, ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. తుని నియోజకవర్గం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడుని కలిసి ఘనంగా సత్కరించి ఫోటో ఫ్రేమ్ అందించి ధన్యవాదములు తెలియజేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పని,అనంతరం పిల్లి సత్యనారాయణమూర్తి, అనంతలక్ష్మి దంపతులను మరియు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబుని, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుణ్ణం చంద్రమౌళిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఫోటో ఫ్రేమ్స్ జ్ఞాపికగా అందచేశారు. ముగింపులో ఆయన మాట్లాడుతూ.. "జిల్లాలోని ఎమ్మెల్యేలను, నియోజకవర్గ ఇంచార్జ్‌లను, నాయకులను మరియు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను. కార్యకర్తలే పార్టీకి ప్రాణవాయువు. రెండోసారి నాకు దక్కిన ఈ బాధ్యతతో మరింత ఉత్సాహంతో పనిచేసి, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరుస్తాను. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగుతాను" అని జ్యోతుల నవీన్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రాగునీరు అందించాలి

విశాలాంధ్ర - నరసాపురం: లక్ష్మణేశ్వరం గ్రామానికి పూర్తి స్థాయిలో తాగు నీరు అందించాలని మాజీ సర్పంచి కూనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆర్డీవో దాసి రాజు కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామపంచాయతీ లో సిపిడబ్ల్యుసి వాటర్ స్కీం ద్వారా ఆధారపడి ఉన్న 9 గ్రామ పంచాయతీల ప్రజలకు త్రాగునీరు సరాపరా చేస్తున్నారు. తాగునీటి పథకం చెరువు ఉన్న మేజర్ పంచాయతీ లక్ష్మణేశ్వరం గ్రామ ప్రజలకు త్రాగునీరు సరఫరా లేక ఇతర ప్రాంతాల నుంచి వాటర్ క్యాన్ల ద్వారా తెచ్చుకోవడం ఆ గ్రామ ప్రజలకు నిరంతర చర్య గా మారిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ ద్వారా ప్రతిరోజు అవసరమయ్యేంత స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరారు. సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - గణపవరం: మానవతా సంస్థ ద్వారా వ్యక్తిత్వ వికాసం కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని తాడేపల్లి మోహనరావు ఆధ్వర్యంలో గణపవరం జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో విద్యార్థులను మోటివేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామానికి చెందిన అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసి ప్రస్తుతం గణపవరంలో సేవా కార్యక్రమాలు అందిస్తున్న అక్షయ ఫౌండేషన్ చైర్మన్ కొనిశెట్టి గణేష్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. అనంతరం మానవతా జిల్లా పర్యావరణ చైర్మన్ మోహన్ రావు, కాకర్ల వినాయక, గంటా అన్నవరం, నాగేశ్వరరావు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వీరవేణి, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, దేవదాస్, విశ్రాంతి టీచర్ మూర్తి, విద్యార్థులకు షీల్డు, సర్టిఫికెట్స్, ఫైల్స్ విద్యార్థులకు అందించారు.

రామ్మోహన్ నాయుడుకు ఘనస్వాగతం

విశాలాంధ్ర -భీమవరం: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం భీమవరంలో అటల్ - మోదీ సుపరిపాలన యాత్రలో పాల్గొని, ఉండి బైపాస్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రత్యేక ఛాపర్ లో పెదఅమిరంలోని హెలిపాడ్ కు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు తో కలిసి చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా పద్మ శ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తాడేపల్లిగూడెం, నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ లు బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, టిడిపి నాయకుడు మెంటే పార్థసారథి, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

గ్రామ పంచాయతీల ఆదాయ వనరులు పెంచాలి

విశాలాంధ్ర - గణపవరం: 2025 - 26 సంవత్సరానికి ఆర్ జి ఎస్ ఏ కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గణపవరం మండల పరిధిలోని గ్రామపంచాయతీలో సొంత ఆదాయం ఓనర్లు మెరుగు పరచడానికి వ్యూహాలు సాంకేతిక తలను అప్గ్రేడ్ చేయాలని గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ బేబీ శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం గణపవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరములో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పన్నులు విస్తరించడం నియంత్రణ అమలను బలోపేతం చేయడం సర్వే మ్యాప్ వంటి సాంకేతిక అంశాలకు సంబంధించి జ్ఞానం రికార్డుల డిజిటలేషన్ మెరుగైన ఆస్తి నివారణ సొంత ఆదాయ వనరులు బలోపదం చేయడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు పల్లి వెంకట సత్యనారాయణ, కె శివాజీ, గణపవరం గ్రామపంచాయతీ కార్యదర్శి దార్ల శివరాం ప్రసాద్ గ్రేడ్1, పంచాయతీ కార్యదర్శిలు వీఆర్వోలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు సర్వేయర్లు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై తనిఖీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పల్స్ పోలియో కార్యక్రమం పై మండలంలో బయ్యనగూడెం ప్రభుత్వాసుపత్రి పరిధిలోగల సరిపల్లి గ్రామంలో డివిజనల్ ప్రోగ్రాం అధికారి పి.ఎస్.ఎస్. ప్రసాద్ పోలియో బూత్ టీం ఇంటింటికి వెళ్లి చేస్తున్న సర్వేని తనిఖీ చేశారు. గ్రామంలో ఆయన పర్యటించి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతి ఇంటికి పోలియో చుక్కలు వెసారా లేదా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు పోలియో చుక్కలు ప్రతి ఒక్కరికి తమ సిబ్బంది వేయడం జరిగిందని తెలపడంతో ఆయన సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం, పి శ్రీనివాసరావు, మాత్రజు, ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆశ్రయ ఫౌండేషన్‌కు లక్ష ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - తాళ్లపూడి : కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్లోని క్యాన్సర్ బాధితుల సహాయార్థం తాళ్లపూడి మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు, యాజమాన్యం రూ. లక్ష ఐదు వేలు రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్ నిర్వాహకులు విజయకుమార్, పల్లవి లకు నగదు అందజేశారు. కరస్పాండెంట్ వి.వి.అనీష్ మాట్లాడుతూ బాల్య దశ నుంచే విద్యార్థులలో ఇతరులకు సహాయం చేయడం అలవాటు చేయడం చాలా మంచిదని తెలిపారు. 2025-2026 పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక్య సహకారం అందించారు. ఆశ్రయ ఫౌండేషన్ వారు విద్యార్థులకు సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమములో మల్లిన ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్‌పట్ల ఆసక్తిని పెంచాలి

విశాలాంధ్ర - ఏలూరు: విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక సుబ్బమ్మదేవి నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలని, వారిలో శాస్త్రీయ విధానంలో ఆలోచన శక్తిని, నూతన ఆవిష్కరణలు చేసే సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధన చేయాల న్నారు. తరగతి గదులలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఉన్న అవగాహన విద్యార్థుల ప్రదర్శనలలో ప్రస్ఫుటంగా కనబడుతున్నాయని, అందరు విద్యార్థులు కూడా డాక్టర్లు ఇంజనీర్లనే కాకుండా శాస్త్రవేత్తలుగా కూడా

అభివ ృద్ధి చెందాలని, తద్వారా భారతదేశం సర్వతోముఖాభివ ృద్ధికి బాటలు వేసినట్లు అవుతుందని తెలియజేశారు, నూతన ఆవిష్కరణల్లో జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్లేలా చూడాలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ రేపటి పౌరుల్ని ప్రతిభ గల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్ది దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివ ృద్ధి దిశగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివ ృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. తల్లికి వందనం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పాఠశాల కిట్లు ,విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని,, విద్యా ప్రమాణాలు పెంచేందుకు పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహించా మన్నారు.

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివ ృద్ధికి చేస్తున్న కృషికి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయన్నారు. సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను చూసి వారిని జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యేలు అభినందించారు. కార్యక్రమంలో ఏలూరు డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఇడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ప్రముఖులు చోడే వెంకటరత్నం, రెడ్డి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 352 అర్జీలు

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ యస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి వారం వారం ప్రత్యేక రివ్యూ చేస్తున్నారని

తెలిపారు. ఒకే ఫిర్యాదు రెండు సార్లు ఎందుకు వస్తున్నాయని ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి, పరిష్కారం కానివి జిల్లా యంత్రాంగానికి తెలియ చెయ్యాలని అన్నారు. ఫిర్యాదులు పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులకు మెమోలు జారీ చేస్తామన్నారు. రెవెన్యూ సర్వీసులు, సర్వే, పిజిఆర్ యస్ సమస్యలు పరిష్కారంపై ఫిర్యాదుదారులు సంతృప్తిస్థాయి తక్కువగా ఉందన్నారు. మండల స్థాయిలో జరిగే పిజిఆర్ యస్ కార్యక్రమాన్నికి వచ్చే ఫిర్యాదుదారులతో చిరునవ్వుతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని, విచారించి చక్కని పరిష్కారం చూపాలని అన్నారు. ఫిర్యాదులు పరిష్కారంలో ఫిర్యాదుదారులు సంతృప్తి పడేవిధంగా సమస్యలు పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరలా రాకుండా అప్రమత్తంగా పిజిఆర్ యస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యస్.వి. నాంచారయ్య, సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి జాప్యం లేకుండా పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజల నుండి వృద్ధాప్య , ఒంటరి మహిళ, వికలాంగ పెన్షన్లు మంజూరు చేయాలని, వృద్ధాప్యంలో ఉన్న వారిని పిల్లలు చూడటం లేదని, రేషన్ కార్డులు కొరకు, డ్రైనేజీ, సరిహద్దు సమస్యలు ఆక్రమణలు, తదితర అంశాలపై రెవెన్యూ, డి ఆర్ డి ఏ, సర్వే, పంచాయతీరాజ్, ఆరోగ్య, పౌరసరఫరాలు, తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జెసి మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వేగవంతంగా పరిష్కారం చేయాలన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి 265 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. స్వీకరించిన ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వృద్ధుల సంక్షేమ అప్పీలేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్, పలు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - టి.నర్సాపురం : లెక్కల మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని విజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు పురం శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు పురంశ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజన్ బాల్యం నుంచి అద్భుతమైన తెలివితేటలు కలిగి ఉండేవారని అన్నారు. కేవలం 33 సంవత్సరాలలో ప్రపంచానికి ఎనలేని సూత్రాలను, సమస్యా సాధనలను అందించారని ఆయన తెలిపారు. గణితంలో ఆయన చేసిన సేవలకు భారత ప్రభుత్వం ఆయన జన్మదినమైన డిసెంబరు 22ను జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు విజయలక్ష్మి, సులోచన, అరుణ, మహాలక్ష్మి, పుష్పావతి, వరలక్ష్మి, ప్రశాంతి, నిర్మల, మధులత, నక్షత్ర, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో చిన్నారుల ప్రతిభ

విశాలాంధ్ర- వీరవాసరం: నేటి సమాజంలో విద్యార్థిని, విద్యార్థులకు చదువుతోపాటు కళలపై కూడా మక్కువ ఉండటం ఆనంద దాయకమని నాట్యాచార్యుడు వినయ్ కృష్ణ తెలిపారు. ద్వారక సాయి సేవా సమితి, సనాతన భారతీయ నృత్యోత్సవం - 2025 పేరుతో ఆదివారం గుడివాడలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన లో గ్రామానికి చెందిన పలువురు చిన్నారు లు ప్రతిభ కనబరచి ఇండియన్ బుక్ ఆఫ్ పురస్కారాలు సాధించినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి తల్లి,తండ్రులు తమ పిల్లలకు కళల గురించి తెలిపి వాటిని నేర్చుకునే విధంగా, నేర్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతరించి పోతున్న ప్రాచీన కళల్లో విద్యార్థినులు కూచిపూడి ప్రదర్శనలో ప్రతిభ చూపి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రావీణ్యం సాధించడం శుభపరిణామ మన్నారు. నృత్య ప్రదర్శనలో కె.కావ్య శ్రీనంద, ఏ.దివ్యశ్రీ, కె.లక్ష్య, ఎల్.ఆనంది, కె.అమృత, వి.వాసవి, కె.చైత్రశ్రీ, కె.తేజశ్రీ, యస్.జాహ్నవి, ఎస్.వేణు కార్తిక, బి.మోక్ష, కె.దివిష, ఎస్.నక్షిత, ఎస్.శివ, ఎస్. దింపుల్, ఎమ్.తన్మయి లకు నిర్వాహకులు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంచుకోవాలి : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర- వీరవాసరం: విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు ప్రాజెక్టుల ద్వారా సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి తెలిపారు.స్థానిక ఎంఆర్కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైజ్ఞానిక ఆవిష్కరణ లు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు, దేశ పురోభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ ను, 10వ

తరగతి విద్యార్థుల కొరకు వంద రోజులు యాక్షన్ ప్లాన్ సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. చదువుతోపాటు విజ్ఞానాన్ని, సమాజంలో నూతన విషయాలను తెలుసుకోవడానికి వార్తా పత్రికలను కూడా రోజు చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తొలుత మ్యాజికల్ సైన్స్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్, శాసనమండలి సభ్యులు బొర్రా గోపిమూర్తి సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి చిత్రపటానికి, భారతీయ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేలా శాంతి కపోతాలను ఎగరవేశారు. అనంతరం ఫ్లెగ్ వ్యాధి వ్యాక్సిన్ కనిపెట్టిన జిల్లా భీమవరం నివాసి ఎల్లాప్రగడ సుబ్బారావు రంగవల్లులతో చిత్రీకరించిన ప్రదర్శనను తిలకించారు. సైన్స్ ఫెయిర్ సందర్భంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాలకు సంబంధించిన సుమారు 146 సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ఆద్యంతం పరిశీలించి విద్యార్థులను ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకుని అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసి గుండా జయప్రకాష్ నాయుడు, ఎంపీపీ వీరవల్లి దుర్గ భవాని, సర్పంచ్ చికిలే మంగతాయారు, జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి పి.శ్యాంసుందర్, జిల్లా సైన్స్ అధికారి వి. పూర్ణచంద్రరావు,డిసిఇబి సెక్రటరీ జివివి.శ్రీనివాస్, ఉప విద్యాశాఖాధికారి ఎన్.రమేష్, నరసాపురం విద్యాశాఖాధికారి మురళి సత్యనారాయణ, తహసిల్దార్ ఏవి రామాంజనేయులు, మండల విద్యాశాఖాధి కారులు శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నూకల కనకదుర్గ, మాజీ ఎంపీపీ వీరవల్లి చంద్రశేఖర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్ని చిన్ని మనసులుకు మరో అవార్డు

విశాలాంధ్ర,-వీరవాసరం: లఘు చిత్రాలను ప్రోత్సాహించి ఆదరించి అవార్డులు ఇవ్వడం వల్ల మరెన్నో లఘు చిత్రాల నిర్మాణానికి అవకాశం ఉంటుందని రచయిత, దర్శకుడు డా.అడబాల లక్ష్మీనారాయణ తెలిపారు. కొమ్మిరెడ్డి క్రియేషన్స్ బ్యానర్ పై కొమ్మిరెడ్డి శ్రీనివాస్ నిర్మాతగా, రచయిత డా.అడబాల లక్ష్మీనారాయణ దర్శకత్వం వహించిన " చిన్ని చిన్ని మనసులు " లఘు చిత్రంకు ప్రత్యేక అవార్డు దక్కిందని బృంద సభ్యులు తెలిపారు. ఆదివారం రాజమండ్రిలో "అభినయ గోదావరి కళానికేతన్ " వారు నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు లఘు చిత్రాల పోటీలలో బెస్ట్ అఫ్ టెన్ ఫిల్మ్ అవార్డుతో పాటు, ఉత్తమ సంగీతం అవార్డును కూడా గెలుచుకుందన్నారు. ఈ అవార్డులను ప్రముఖ సినీ సీనియర్ నటులు నాగ మహేష్ చేతుల మీదుగా డైరెక్టర్ డా.అడబాల లక్ష్మీనారాయణ, కో - డైరెక్టర్ నాగరాజు కౌరు, కొమ్మిరెడ్డి శ్రీనివాస్ లు అందుకున్నారు. లఘు చిత్ర బృందానికి సర్పంచ్ గెద్దం భారతి, వైస్ ఎంపిపి రాము,శ్రీ కృష్ణ దేవరాయ నాటక పరిషత్తు, సేవా ట్రస్ట్ అధ్యక్షులు గోపాలకృష్ణ, సర్వేశ్వరావు, గెద్దం భాస్కరరావు తదితరులు అభినందించారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన కలిగించాలి

విశాలాంధ్ర-ఏలూరు: విద్యుత్ పొదుపుపై విద్యార్థి స్థాయి నుండే అవగాహన కలిగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ చెప్పారు. ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా

జిల్లా వ్యాప్తంగా విద్యుత్ పొదుపుపై పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విజేతలకు స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించినట్టు తెలిపారు. విద్యుత్, ఇంధన పొదుపుపై జిల్లాలోని అన్ని పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.సాల్మన్ రాజు , పర్యవేక్షక ఇంజనీర్, టి.శశిధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్, టి.రాజ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ..సంజయ్ కుమార్, ఇ.రాంబాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విద్యుత్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

క్రీస్తు జీవితం మానవాళికి ఆదర్శం

విశాలాంధ్ర-లింగపాలెం: క్రీస్తు జీవితం మానవాళికి ఆదర్శప్రాయమని ప్రతి ఒక్కర దయ,ప్రేమతో జీవనం సాగించాలని తహసిల్దార్ నజీముల్లాషా అన్నారు. లింగపాలెం రెవిన్యూ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలలో ఈయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీస్తు సందే శాన్ని వివరించారు. మానవుల పాపాలను క్షమించడం కోసం మానవునిగా పుట్టిన క్రీస్తు సమాజంలో మంచి కోసం తమ ప్రాణాలనే అర్పించారని అన్నారు. ఈయన జీవితం మానవాళికి మార్గమని బోధించారు. ప్రతి మనిషి తమకు అప్పగించిన పనిని న్యాయబద్ధంగా నిర్వహించినప్పుడు సమస్యలు తలెత్తవని క్రీస్తు అనుచరణలో ఇదొక భాగమని తహసిల్దార్ అన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారులు ప్రసాద్, నాగబాబు రెవిన్యూ అధికారుల సంఘ నాయకులు శ్రీను, రంగారావు, లక్ష్మీనారాయణ,గోపి తదితరులు పాల్గొన్నారు.

పెదపాడు హైస్కూల్లో ఘనంగా మ్యాథ్స్ డే

విశాలాంధ్ర-పెదపాడు: భారతదేశానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పెదపాడు శ్రీ కాకరాల చంద్రశేఖర రావు జడ్పీ హైస్కూల్లో మాథ్స్ డే ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు ఎస్. శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మ్యాథ్స్‌డే సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, రంగోలి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. గణిత శాస్త్రం ప్రాముఖ్యతను విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు ఎల్ రామచంద్రరావు, ఎం.అరుణ్ కుమార్, యం.మల్లీశ్వరి తెలియజేశారు.

మ్యాథ్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ జి. విజయ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించండి మహా ప్రభో!

విశాలాంధ్ర-ఉండి: గ్రామ రెవెన్యూ అధికారులకు ఆ సర్వే ,ఈ సర్వే, ఆపన్ను ,ఈ పన్ను, సుమోటో కాస్ట్ ధ్రువపత్రాలు, మ్యూ టేషన్స్ , కస్టోడియన్ విధులు ,ఎలక్షన్ డ్యూటీ, హౌసింగ్ దరఖాస్తు, మరియు రెవెన్యూ విధులు అంటూ పని ఒత్తిడి బాగా పెంచేస్తున్నారని, పని ఒత్తిడి తగ్గించండి మహాప్రభో అంటూ గ్రామ విఆర్వోలు ఎలక్షన్ డిటి రత్నకుమారుకు, ఎంపీడీవో ఎం వి ఎస్ ఎస్ శ్రీనివాస్ కు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కేతిరెడ్డి గోపాలకృష్ణకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు సైలాడ చిన్న రావు మాట్లాడుతూ ఆ సర్వేలు ఈ సర్వేలు ఈ డ్యూటీ ఆ డ్యూటీ అని వీఆర్వోలు పై పని ఒత్తిడి బాగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిడితో మానసిక వ్యథ కు గురవుతున్నామని పేర్కొన్నారు. నిత్యం పని ఒత్తిడితో కుటుంబ సభ్యులతో కూడా గడపలేకపోతున్నామని వివరించారు. వీఆర్వోలపై రోజువారి పని ఒత్తిడి తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యామిలీ సర్వేలో మినహాయింపు, బయోమెట్రిక్ అటెండెన్స్ అదర్ ఆప్షన్ లో వేసుకునే విధంగా వీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఒకపక్క ప్రభుత్వం, మరోపక్క ఉన్నతాధికారుల ఆదేశాలు తమ విధి నిర్వహణలో ఒత్తిడి బాగా పెరుగుతుందని వీఆర్వోల పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి అనే చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ,ప్రభుత్వం తమ మానసిక ఒత్తిడిని స్థితిని దృష్టిలో పెట్టుకొని పని ఒత్తిడి తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 19 గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.